నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

మంగళవారం 5 డిసెంబర్ 2023 | TUESDAY, DECEMBER 5, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 8


## కేసీఆర్ నేతృత్వంలోనే పట్టణం అభివృద్ధి



క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న శంకర్‌నాయక్

- ప్రజాతీర్పును గౌరవిస్తాం..
- కార్యకర్తలు అధైర్యపడొద్దు..
- ప్రజల సమస్యలపై పోరాడుతా..
- మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

8వ పేజీలో..

## బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలకు అండగా ఉంటాం..

- ప్రజాతీర్పు శిరసావహిస్తాం..
- కేసీఆర్ సంక్షేమం కొనసాగాలనే మా తపన
- ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత

8

## ప్రజాతీర్పే శిరోధార్యం

- కేసీఆర్ పాలనలో ప్రతి పల్లెల్లో అభివృద్ధి
- ఓటమికి గల కారణాలపై చర్చిస్తాం
- ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తాం..
- కేసీఆర్ ఆదర్శ పాలన చరిత్రలో లిఖించబడుతుంది..
- ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

8



మాట్లాడుతున్న తక్కళ్లపల్లి రవీందర్‌రావు





# పాగాల అస్తమయం

**జనగామ జడ్పీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి హఠాన్మరణం**

మధ్య పేజీలో

- హాస్పిటల్‌లో తుదిశ్వాస.. ఉమ్మడి జిల్లాలో విషాదం.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం
- సంపత్‌రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా.. నివాళులర్పించిన కడియం, పల్లా
- నేడు స్వగ్రామం రాజవరంలో అంత్యక్రియలు.. హాజరుకానున్న కేటీఆర్

*జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి (55) సోమవారం సాయంత్రం గుండెపోటుతో కన్నుమూశారు. హనుమకొండలోని స్వగృహంలో టీ తాగిన కొద్దిసేపటికే గుండెపోటు రావడంతో ఒక్కసారిగా సోఫాలో కుప్పకూలారు. అప్రమత్తమైన ఆయన భార్య, వెంటనే సమీపంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. తెలంగాణ సాధన ఉద్యమంలో ముందుండి పోరాడి, బీఆర్ఎస్‌లో వివిధ పదవులు చేపట్టి, వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్న ఆయన మృతితో పార్టీ శ్రేణుల్లో విషాదం అలుముకుంది. సంపత్‌రెడ్డి పార్థివదేహాన్ని స్వగ్రామం చిల్పూరు మండలంలోని రాజవరానికి తరలించగా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేరుకొని నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. నేడు అంత్యక్రియలు జరుగనుండగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారు.*

- జనగామ, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ)/స్టేషన్‌ఘన్‌పూర్

**హనుమకొండలోని నివాసంలో గుండెపోటు**





# మంత్రి రేసులో ముగ్గురు..

**మినిస్టర్ పదవి కోసం యత్నాలు**

- ముందు వరుసలో సీతక్క పేరు..
- పోటీలో దొంతి మాధవరెడ్డి, కొండా సురేఖ సైతం..
- ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశం

2

*రాష్ట్ర మంత్రివర్గంలో ఉమ్మడి వరంగల్ నుంచి ఎవరెవరికి బెర్తులు ఖాయమవుతాయన్నదానిపై జోరుగా చర్చ నడుస్తున్నది. ఉమ్మడి జిల్లాలోని 10అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ గెలవగా, 'మంత్రి పదవి' రేసులో ములుగు నుంచి ధనసరి అనసూయ (సీతక్క), వరంగల్ తూర్పు నుంచి కొండా సురేఖ, నర్సంపేట నుంచి దొంతి మాధవరెడ్డి ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సీతక్కతో పాటు మరొకరికి అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు. మరోవైపు హనుమకొండ జిల్లాలో భాగంగా ఉన్న హుస్నాబాద్ నుంచి గెలిచిన పొన్నం ప్రభాకర్, భూపాలపల్లి జిల్లాలో భాగమైన మంథని నుంచి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు సైతం చోటుండే అవకాశముందని అంచనా వేస్తున్నారు.*

- వరంగల్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

## రైతుల్లో మిచౌంగ్ గుబులు

- ఆందోళన కలిగిస్తున్న తుఫాన్ హెచ్చరికలు
- ఒక్కసారిగా కమ్ముకున్న మబ్బు
- కల్లాలు, రోడ్లపై ధాన్యం కుప్పలు
- పరదాలు కప్పి అప్రమత్తం
- మిరపకు ఆకుముడత సోకే ప్రమాదం

- మధ్య పేజీలో



గోవిందరావుపేట : ధాన్యం రాశులపై పరదాలు కప్పుతున్న రైతులు